

ఓటేసిన తర్వాత విజయసంకేతం చూపుతున్న మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత



బొటనవేలి సిరాగుర్తును చూపుతున్న దాసరి మనోహర్‌రెడ్డి కుటుంబసభ్యులు



బొటనవేలి సిరాగుర్తును చూపుతున్న కోరుకంటి చందర్ కుటుంబసభ్యులు

# ఓటేసిన ప్రముఖులు

గోదావరిఖని/పెద్దపల్లి/ మంథని నవంబర్ 30: రామగుండం నియోజక వర్గం స్థానంకు గురువారం జరిగిన ఎన్నికల్లో ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ తిలక్‌నగర్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే బస్టాండ్ కాలనీ సమీపంలో గల పోలింగ్ కేంద్రంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో పుట్ట మధూకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దపల్లి ఇండియన్ మిషన్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో పెద్దపల్లి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి, ఆయన సతీమణి పుష్పలత కొడుకు దాసరి ప్రశాంత్‌రెడ్డి, కొడలు పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ఓటేశారు. పెద్దపల్లి ప్రభుత్వ ఉన్నపాఠశాల స్టేషన్‌లో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతిరావు ఓటుహక్కు వినియోగించుకున్నారు. పెద్దపల్లిలోని రంగంలపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కేంద్రంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ క్యూలైన్లో నిలుచుండి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న కోలేటి దామోదర్, రఘువీర్‌సింగ్ దంపతులు, పెద్దపల్లి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



జూలపల్లి: తేలుకుంటలో ఓటుహక్కు వినియోగించుకున్న జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్



ఓటేసేందుకు క్యూలైన్లో నిలుచున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్



మంథని మండలం వెంకటాపూర్‌లో పుట్ట మధుకు స్వీటు తినిపిస్తున్న నాయకులు

## బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- కేసీఆర్ సర్కారు పథకాలను చూసి ఓటర్లు ఆదరించారు
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

మంథని/ మంథని రూరల్, నవంబర్ 30: 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక రాజగృహలో గురువారం డాక్టర్ అంబేద్కర్, ఆయన తల్లి పుట్ట లింగమ్మ ప్రతిమలు, చిత్రపటాలకు నివాళులర్పించగా పుట్ట మధూకర్‌కు పుట్ట శైలజ కంకణం కట్టారు. సుందిళ్లలోని శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంథని మండలం వెంకటాపూర్ లోని పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ ప్రవేశ పెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సీఎం కేసీఆర్ సర్కారునే కోరుకుంటున్నారన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్‌కు స్పష్టమైన అధిక్యం కనిపించిందన్నారు. గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ప్రకటించారు. ఉదయం నుంచి సాయంత్రం నియోజవర్గంలో కలియదిరిగారు. రామగిరి మండలం సుందిళ్ల, మంథని ప్రభుత్వ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ఐదు పోలింగ్ కేంద్రాలు, కాటారం మండలం దేవరాంపల్లి, గారెపల్లి, మహాముత్తారం మండలంలోని యామన్‌పల్లి, మహాముత్తారం, ములుగులపల్లి, మహదేవపూర్, కమాన్‌పూర్, రామగిరి మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను పుట్ట మధూకర్ సందర్శించారు. ఓటింగ్ సరళిపై ఆరా తీశారు.

## కేసీఆర్ పాలన పై సంపూర్ణ విశ్వాసం

- అసెంబ్లీ ఎన్నికల్లో కొనసాగిన బీఆర్ఎస్ హవా
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 30: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోలింగ్‌లో బీఆర్ఎస్ హవా కొనసాగిందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి, ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి కోప్పుల ఈశ్వర్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో ఏవరు ఎన్ని జిమ్మికులు చేసిన ఆరు పథకాలు పేరిట ప్రజలను మభ్యపెట్టిన ప్రజలు కేసీఆర్‌పై సంపూర్ణ విశ్వాసంతో ఓట్లు వేసినట్లు తెలిపారు. ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలని నూతన ప్రణాళికలతో కొత్త హామిలను ఎజెండాతో ఈ ఎన్నికలకు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందనున్నట్లు తెలిపారు. ఇక్కడ రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్, మేయర్ అనిల్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులురాలు మూల విజయారెడ్డి ఉన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించారు

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, నవంబర్30: పెద్దపల్లి నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులను చూసే ఓటర్లు ఆదరించారని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఇండియన్ మిషన్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆయన సతీమణి దాసరి పుష్పలతారెడ్డి, కొడుకు దాసరి ప్రశాంత్ రెడ్డి, కొడలు పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి తమ ఓటు హక్కును వినయోగించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ తనకు ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ హవా కొనసాగిందని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలకు ప్రజలు ఓటుతో మద్దతు తెలిపారని చెప్పారు. పెద్దపల్లి నుంచి తాను తప్పకుండా విజయం సాధిస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని పేర్కొన్నారు.



మంథని మండలం వెంకటాపూర్‌లో స్వీట్లు పంచిపెడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ శ్రేణుల ముందస్తు సంబురాలు

- పటాకులు కాల్చిన నాయకులు
- పుట్ట మధూకర్‌కు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు

మంథని/మంథని రూరల్/ ముత్తారం, నవంబర్ 30: మంథని నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు ముందస్తు సంబురాలు జరుపుకున్నారు. ఓటింగ్ సరళిని చూసి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని అంచనాకు వచ్చిన శ్రేణులు హర్షం ప్రకటించారు. మంథని మండలం వెంకటాపూర్‌లో స్వీట్లు పంచిపెట్టారు. ఓటేసేందుకు వచ్చిన పుట్ట మధూకర్ సైతం స్వీట్లు తినిపించి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. మంథని మండలం ఖానాపూర్, ముత్తారం మండలకేంద్రాల్లో సైతం ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం గడుతున్నారని నాయకులు పటాకలు కాల్చారు. బీఆర్ఎస్ సర్కారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు పుట్ట మధూకర్ చేసిన సేవలను ఓటర్లు బీఆర్ఎస్‌కు పట్టంగట్టారని సంతోషం వ్యక్తంచేశారు.